
# మామిడి పండ్ల ఎగుమతి దిశగా ఉత్పత్తి పద్ధతులపై అతిథి ఉపన్యాసం



**ప్రజాస్వరం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం స్కల్టగు ములుగులో, "ఎగుమతి దృష్టితో మామిడి ఉత్పత్తి" ఎక్సపోర్ట్ ఒరింటేషన్ ప్రొడక్షన్ అఫ్ మ్యాంగో పై ఒక ముఖ్యమైన అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆపేద అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్సపోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ సంస్థకు చెందిన ఏజీమ్ శ్రీ ఆర్. పి. నాయుడు బీడీమ్ బాషా ముఖ్య వక్తలుగా పాల్గొని, మామిడి పండ్లను అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేయడం పై రైతులకు, విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. వారు గ్లోబల్ గ్యాప్ ప్రమాణాలు, పంటలో అవశేషాల రెసిదురు లెవెల్స్ నియంత్రణ, నాణ్యత ప్రమాణాలు, గ్రేడింగ్, ప్యాకింగ్, కోల్డ్ చైన్ నిర్వహణ ఎగుమతి విధానాలపై విపులంగా వివరించారు. అలాగే, మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన ధృవపత్రాలు, మార్కెట్ అవకాశాలు ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీన్ ఆఫ్ హార్టికల్చర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్. జె. చీనా నాయక్ రైతులు సంప్రదాయ సాగు విధానాల నుంచి ఆధునిక, ఎగుమతి దృష్టితో సాగు పద్ధతులకు మారాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన పీజీహస్ , ఆఫీసర్ ఇంచార్జి డా. డి. విజయ విద్యార్థులు రైతులు ఇలాంటి సాంకేతిక జ్ఞానాన్ని ఉపయోగించి అధిక ఆదాయం సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని డా. వి సుచిత్ర సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిజి బోధనా అధ్యాపకులు డా. జి. సతీష్, శ్రీ బి. చంద్రశేఖర్, శ్రీమతి సింధుజ, పరిపాలనా అధికారి తులాసిరాని, పెద్ద సంఖ్యలో రైతులు, విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పేదల పాలిట వరం.. గ్రామ సర్పంచ్ రాము నాయక్

**(ప్రజాస్వరం) ఏప్రిల్ 23**

రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల పాలిట వరం లాంటిదని గ్రామ సర్పంచ్ రాముసాయక్ అన్నారు. గురువారం నడింతండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న సర్పంచ్ రాము నాయక్ అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజాప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు పేదల పాలిట వరం ల ఉందన్నారు అలాగే నడిమి తండా గ్రామానికి 5 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం పట్ల మంత్రి వివేక్ వెంకటస్వామి గారికీ కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కేతావత్ బుజ్జి సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో ఎంపీడీవో జ్ఞానేశ్వర్ సర్పంచ్ రాము నాయక్ పంచాయతీ సెక్రెటరీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు



## ఎంజేపీ గురుకుల ప్రిన్సిపాల్ స్రవంతికి సన్మానం

- **అభినందించిన తల్లిదండ్రులు అధ్యాపబృందం**

**పటాన్ చెరు,ఏప్రిల్ 23 ప్రజా స్వరం**


పటాన్ చెరు మండలం చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల,మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా టీచర్, తల్లిదండ్రుల మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసినందుకుగాను,ఎంజేపీ ప్రిన్సిపా ల్ స్రవంతిని తల్లిదండ్రులు మరియు అధ్యాపక బృందం,ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ బి. స్రవంతి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఉత్తమమైన అధ్యాపక బృందంతో విద్య జరుగుతుందని,విద్యార్థుల కృషి అధ్యాపకుల మార్గదర్శకత్వంతో సహాయ సహకారంతో విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రుల సహకారంతో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రేఖలక్ష్మి,వార్డెన్ శ్రీధర్, అధ్యాపకులు,దశరథ్, దేవయ్య, అనిల్, శివశంకర్,రాజ్ కుమార్, హుస్సేన్, రాజస్వామి,మాధురి మౌనిక,శ్రీ లక్ష్మి,త్రివేణి,వినయ్ విష్ణు వర్ధన్, హుస్సేన్, క్రాంతి శ్రీకాంత్, నర్సింలు,ప్రశాంత్, మహేందర్, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## సమ్మర్ ట్రైనింగ్ పుస్తకాలను పంపిణీ చేసిన ప్రిన్సిపాల్ నాగేశ్వర్

**(ప్రజాస్వరం)మేడ్చల్:**

జిహెచ్ఎంసి మేడ్చల్ సర్కిల్ లోని పాత గ్రామపంచాయతీ వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము జరిగింది. ఈ సమావేశానికి సుమారు 50 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్ విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. వేసవిలో విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు వారి యొక్క తరగతి గ్రూపులలో సమ్మర్ ట్రైనింగ్ పుస్తకాలు పంపిణీ చేశామని తెలిపారు.ఈ సంవత్సర కాలానికి గాను పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 20 మంది విద్యార్థులకు పిన్సిపాల్ నాగేశ్వర్ బహుమతులను ప్రధానం చేసినట్లు తెలిపారు.




## మొక్కను నాటిన ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి దంపతులు



- **గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ అనిల్ మొగిలి ఆధ్వర్యంలో**

**ప్రజాస్వరం గజ్వేల్ ప్రతినిధి :**

గజ్వేల్ నియోజకవర్గం ములుగు గ్రామంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి డైరెక్టర్ కెసిఆర్ నమ్మినబంటు వారి ప్రియ శిష్యులు అయినటువంటి బట్టు అంజి రెడ్డి వారి వివాహ వార్షిక దినోత్సవ సందర్భంగా కుటుంబ సమేతంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ ఛాలెంజ్ హరితసేన ఆధ్వర్యంలో మొక్క నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హరితసేన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ అనిల్ మొగిలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పండుగ రోజు అని తెలంగాణ జాతిపిత కేసిఆర్ దంపతుల అలాగే వారి శిష్యులు బట్టు అంజి రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భం పురస్కరించుకొని మొక్కను నాటినటువంటి బట్టు అంజిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ గొప్ప కార్యక్రమాన్ని తీసుకొని వచ్చినటువంటి మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్టీసీ కార్మికులకు నిరవధిక సమ్మెకు సాంఘిభావం తెలిపిన బి ఆర్ ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాస్వరం గజ్వేల్ ప్రతినిధి :**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల ఆహ్వానం మేరకు 2వ రోజు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న నిరావధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో ప్రభుత్వం ఉన్నదా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజాస్వామ్యంలో పోలీస్ లను అడ్డుపెట్టుకొని ఆర్టీసీ కార్మికులను బెదిరించి ప్రయివేట్ డ్రైవర్లును పెట్టి బస్సులను నడిపితే వారి వల్ల జరిగే పరిణామాలు ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం త్వరగా పరిష్కారం చేయాలనీ ఆర్టీసీ కార్మికులను చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల పట్ల బి ఆర్ ఎస్ పార్టీ మద్దత్తు ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్టీసీ కార్మికులు సీఐటీయు నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు బెండే మధు తదితరులు పాల్గొన్నారు.




## వారాసిగూడలో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

- **ఐదుగురిపై కేసు, మెయిన్ బుకీ పరారీ..**

**సికింద్రాబాద్, ఏప్రిల్ 23 ( ప్రజాస్వరం ):**



వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబర్ నగర్‌లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు అంబర్ నగర్ ప్రాంతంలో దాడి చేసిన పోలీసులు, Peach777.com వెబ్‌సైట్ ద్వారా బెట్టింగ్‌కు పాల్పడుతున్న సబ్ బుకీ చింతకింది సాయి కిరణ్‌తో పాటు పంటర్లు గంట శ్యామ్ ప్రసాద్, సుంకరి రాకేష్, సయ్యద్ హయాత్‌లను అదుపులోకి తీసుకున్నారు. కాగా మెయిన్ బుకీ మాంటీ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ₹1,08,500 నగదుతో పాటు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు సాయి కిరణ్‌ను రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న వ్యక్తి కోసం గాలిస్తున్నామని వారాసిగూడ ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

## రెండో రోజు ఆర్టీసీ బస్సుల బంద్...

- **జేబీఎస్ వద్ద ఆర్టీసీ జేఏసీ నేతలు, కార్మికుల ర్యాలీ...**
- **ప్రయాణీకుల ఇబ్బందులు**
- **మెట్రో రైళ్ళు జనంతో ఫుల్**
- **డ్రైవర్,కండక్టర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం**

**సికింద్రాబాద్,ఏప్రిల్ 23 ( ప్రజాస్వరం ):**




రెండో రోజు ఆర్టీసీ బస్సుల బంద్ తో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. సికింద్రాబాద్ ప్రాంతంలోని రాణిగంజ్,కంటోన్మెంట్,పికెట్ మూడు డిపోల వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ జేఏసీ నాయకుడు నగేశ్ పటేల్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని నినాదాలు చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం చర్చలకు పిలిస్తే తాము వెళ్లడానికి సిద్ధమే అని తెలిపారు. రాణిగంజ్ డిపోలో మొత్తం 149 బస్సులు ఉండగా, ఇందులో 105 బస్సులు నడిచినట్లు డిపో మేనేజర్ శ్రీధర్ తెలిపారు. అలాగే కంటోన్మెంట్ డిపోలో మొత్తం 188 బస్సులు ఉండగా, ఇందులో 124 బస్సులు తిరిగినట్లు డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. జిల్లాలకు మాత్రమే నడిచే పికెట్ డిపోలో మొత్తం 85 బస్సులు ఉండగా, ఇందులో ఆరు బస్సులు నడిచినట్లు మేనేజర్ రవీంద్రనాయక్ తెలిపారు. ఆయా డిపోల్లోని బస్సుల నిర్వహణకు డ్రైవర్లు,కండక్టర్లు అవసరం ఉన్నారని వారు తెలిపారు. అర్హులైన వారు తమ సర్టిఫికెట్లతో డిపోలకు రావాలని కోరారు. పదవ తరగతి పాస్ అయిన వారు కండక్టర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని, డ్రైవర్ పోస్టులకు 18నెలల అనుభవం,భారీ వాహన లైసెన్స్ తో పాటు 18నెలల అనుభవం ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిపికెట్లు,లైసెన్స్,ఆధార్ కార్డుతో డిపో మేనేజర్లను సంప్రదించాలని కోరారు.

## సర్పంచ్ దిన రాజలింగం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకేట్స్ పంపిణి

**ప్రజాస్వరం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్ దిన రాజలింగం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకేట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా దిన రాజలింగం మాట్లాడుతూ ప్రభుత్వం ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో ఓ ఆర్ ఎస్ ప్యాకేట్స్ త్రాగు నీరు వడ దెబ్బ తగలకుండా టెంట్లు ఫాస్టెడ్ కిట్స్ అందుబాటులో ఉండేటట్లు ప్రభుత్వం ఆదుకునేటట్లు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రోళ్ల నరేష్ గ్రామ కార్యదర్శి రేఖా ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999